8

# 2 కొరింథీయులకు: పౌలు హృదయమునుండి

## శీర్షిక

2వ కొరింథీయులకు పత్రిక దాన్ని పొందినవారి పేరిట పిలువబడింది. క్రొత్త నిబంధనలో "కొరింథులోనున్న దేవుని సంఘమునకు" (1:1) సంబోధింపబడిన రెండవ పత్రిక.

## పూర్వ చరిత్ర

ఇది మొదటి కొరింథీయుల పత్రికకు పాలోఆఫ్‌లాంటిది. రెండును అపొస్తలుడైన పౌలుచే వ్రాయబడినవే (1 కొరింథీయులకు 1:1 మరియు 2 కొరింథీయులకు 1:1 పోల్చి చూడు).

కొరింథుకు పౌలు ఉత్తరం పంపిన తరువాత, తీతును కొరింథుకు పంపాడు (12:18). కొద్ది కాలం తరువాత, ఎఫెసులోని పౌలు పని ఆటంకపరచబడింది (1:8–11; అపొస్తలుల కార్యములు 19:23–20:1). అతడు ఉత్తర దిశగా త్రోయకు వెళ్లాడు, అక్కడ పని చేస్తూ తీతుకొరకు వేచియున్నాడు. తీతు రాకపోయే సమయానికి, పౌలు మాసిదోనియకు వెళ్లాడు. అక్కడ యెరూషలేములోని బీదలైన క్రైస్తవుల కొరకు చందా పోగుచేశాడు (8:1–5; 9:2, 4). ఎట్టకేలకు అక్కడ తీతు పౌలును కలిసికొన్నాడు (2:13; 7:5–7; అపొస్తలుల కార్యములు 20:1, 2). తీతు రిపోర్టు ప్రధానంగా అనుకూలంగానే ఉంది. క్రైస్తవులలో ఎక్కువమంది పౌలు హెచ్చరికలకు అనుకూలంగా స్పందించారు. ఉదాహరణకు, వారు 1 కొరింథీయులకు 5 (7:6నుండి. )లో సూచింపబడిన మనిషితో సహవాసాన్ని వెనుకకు తీసికొన్నారు.

కొందరు (యూదా మతాభిమానులు, 11:22) పౌలును వ్యతిరేకించి, అతనిని విమర్శించి, అతని ఉద్దేశాలను ఆక్షేపించి, అతని అపొస్తలత్వాన్ని ప్రశ్నించారు. దానికి "రుజువుగా," కొరింథును సందర్శించాలనే తన ప్లాన్నును మార్చుకున్న సంగతిని (1:15–2:1), పౌలు ఏ సిఫారసు పత్రికలను తన వెంట తీసికొని వెళ్లలేదని (3:1), అతని వ్యక్తిత్వాన్ని గూర్చి (10:10), ఏ జీతం పుచ్చుకొనకయే పరిచర్య చేస్తాడని (11:17) ఒప్పుకొన్న సంగతిని వారు ఉదహరించారు.

దీనికంతటికి పౌలు జవాబు కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో ఉంది. మొదటి పత్రిక వ్రాసిన పలు నెలల తరువాత, ఈ పత్రిక మాసిదోనియనుండి వ్రాయబడింది (ఒక సంవత్సరం వరకు ఉండవచ్చు, 8:10; 9:2).

ఉత్తరంలో, కొరింథీయుల జవాబుకు పౌలు ఆనందించుచు, గత ఉత్తరంలో వ్రాసినవాటి విషయమై, ప్రత్యేకించి కానుకల విషయమై చర్చించాడు (8; 9 అధ్యాయాలు). ఏదియెలాగున్నా, ఉత్తరంలో ఎక్కువ భాగం, తన అపొస్తలత్వానికిని, పరిచర్యకును డిఫెన్స్‌గా మాట్లాడాడు: "... నేను ఏమాత్రపువాడను కాకపోయినను మిక్కిలి శ్రేష్ఠులైన యీ అపొస్తలులకంటె నేను ఏ విషయములోను తక్కువవాడను కాను. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుటవలన, అపొస్తలునియొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను" (12:11, 12; 11:5 చూడు). తొలి అధ్యాయాలు తన స్నేహితులకు ఆదరణ కలిగించాయి; చివరి అధ్యాయాలు తన శత్రువులను ఎదుర్కొంటున్నయై ఉంది. (ఒకదానిలోనే రెండు భాగాలు వేరైనవై ఉన్నందున, 2 కొరింథీయులకులో కొందరు రెండు ఉత్తరాలున్నట్టు చూస్తారు. ఆలాటి సిద్ధాంతానికి ఏ మూల వాక్యపు రుజువు లేదు.)

తరువాత సంఘటనల కొరకు, "రోమీయులకు: విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడుట" మరియు "ఎఫెసీయులకు: క్రీస్తు, ఆయన సంఘము" అనే పూర్వ చరిత్రను చూడు.

**అవుట్‌లైన్**

ఇది ఉద్వేగంతో కూడిన ఉత్తరం, అవుట్‌లైన్ చేయడానికి కష్టమైనది. పౌలు యొక్క అనేక ఉత్తరాలవలె యిది ఒక క్రమ పద్ధతిలో లేదు. అయినా, యిక్కడ సింపుల్ అవుట్‌లైన్ యివ్వబడింది:

I. పౌలు మరియు అతని పని (1–7).
  A. అతని ఉద్దేశాలు (1; 2).
  B. అతని సందేశం (3–5).
  C. అతని అధికార ఆజ్ఞ (6; 7).

II. పౌలు, అతని సవాలు; పేదలకొరకైన చందా పోగుచేయుట (8; 9).

III. పౌలు మరియు అతని విమర్శకులు (10–12).
  A. అతని పై రూపము (10).
  B. అతని అపొస్తలత్వము (11; 12).
  C. అతని విన్నపము (13).

**2 కొరింథీయుల పత్రికనుండి పాఠాలు**

2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక పౌలు రచనల్లో బహు వ్యక్తిగతమైనది. తన జీవితాన్ని గూర్చి మరెక్కడను కన్పించని వివరాలు అతడు యిందులో యిస్తాడు; అతని శరీములోని ముల్లు; "మూడవ ఆకాశమునకు" కొనిపోబడడం వగైరాలు (12:2).

ఏదియెలాగున్న, అతి ఎక్కువైన ప్రాముఖ్యత ఏమంటే, మరి ఏ యితర ఉత్తరంలో లేనంతగా పౌలు యిక్కడ తన హృదయాన్ని వ్యక్తపరచుతాడు. పౌలు ఆత్మ సంబంధమైన సూపర్‌మేన్ కాదు; అతడు తన నిజమైన రక్తాన్ని ఒలికించాడు, నిజమైన కన్నీళ్లు కార్చాడు.

క్రీస్తు సువార్త ప్రకటించడంలోను సహజంగా సేవ చేయడంలోను ఈ గ్రంథమందు బహు ప్రత్యేకమైన సందేశముంది. సువార్తికుని పనిని గూర్చి నీవు తెలిసికొనగోరితే, 1, 2 తిమోతిలు, తీతు పత్రికలను చదువు. సువార్తికుని జీవితాన్ని గూర్చి నీవు తెలిసికొనగోరితే 2 కొరింథీయులకు చదువు.

ఈ ఉత్తరములో జీవితంలోని దుర్దశను లేక ప్రతికూలతను ఎలా ఎదుర్కోవాలో తెలియజేసే ప్రత్యేకమైన సందేశం ఉంది. దేవుని మీద తాను ఆధారపడిన సంగతిని పౌలు మానక సూచిస్తున్నాడు. క్రీస్తు సమస్తానికి చాలినవాడై ఉన్నాడనియు తన బలహీనతలో ఆయన బలమిస్తాడనియు అతడు తెలిపాడు. ప్రతి జీవితానికి యిక్కడ ఒక పాఠముంది!

నీవు ఈ ఉత్తరం చదివేటప్పుడు పౌలు హృదయాన్ని నీ హృదయంతో మాట్లాడనిమ్ము.

---

## సమస్తమైన ఆదరణ అనుగ్రహించు దేవుడు
## (2 కొరింథీయులకు 1:3-11)

2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక మనకు ఆదరణను గూర్చిన ఎంతటి ఆశ్చర్యకరమైన పాఠాలను యిస్తుందో! రెండవ కొరింథీయులకు వ్రాసిన పత్రిక ఆదరణ నొసగు పత్రికయైయుంది. ఈ పత్రికలో ఆదరణ అనే పదం 29 సార్లు ఉపయోగింపబడింది: పదునెనిమిది సార్లు క్రియా రూపంలోను, పదకొండుసార్లు నామవాచక రూపంలోను ఉంది. ఈ ఆదరణ కేవలం దయ చూపడం కాదు. "సహాయము చేయుటకు మరొకని చెంతకు పిలుచుట" అని గ్రీకు పదం సూచిస్తుంది. *ఓదార్చడం, ప్రోత్సహించడం* అనే రెండు ఆలోచనలు యిందు ఏకమై ఉన్నాయి.

దేవుడు ఆదరించు దేవుడు. వాస్తవానికి, ఆయన "సమస్త ఆదరణను అనుగ్రహించు దేవుడైయున్నాడు" (1:3). దేవుడు సమస్త ఆదరణకు మూలమైనవాడనడం హెబ్రీయుల విధానమైయుంది.

I. మనకందరికి సమస్యలుంటాయి.
   A. పౌలు దేవుని వర్తమానికుడైయున్నాడు, అయితే అతనికి కూడ సమస్యలున్నాయి.
      1. అతనికి ప్రతివిధమైన సమస్య ఉంది (1:4-6, 8, 9ఎ).
         ఎ. బాధలు, కష్టాలు అనేవాటికి 10 గ్రీకు పదాలున్నాయి; ఆ పదింటిలో అయిదు (యిందులో) ఈ లేఖన భాగంలో వాడబడ్డాయి!

బి. తాను నిరుత్సాహపడినట్లు సహితం పౌలు అంగీకరించాడు: "ఎటుబోయినను మాకు శ్రమయే కలిగెను; వెలుపట పోరాటములు లోపట భయములు ఉండెను" (7:5). నిరుత్సాహపరచబడడం నరులకు సహజం; అది జరిగినప్పుడు సిగ్గుకరమైన సంగతి కాదు.

2. పౌలు సమస్యలన్నిటిలో ఉద్దేశం ఉంది (రోమా 5:3; 8:28). అతని సమస్యలు అతనికి సహాయం చేశాయి.
   ఎ. ఇతరులకు సహాయము చేయుటకు అతని యోగ్యునిగా తీర్చాయి (1:3, 4).
   బి. మంచి మాదిరిగా ఉండుటకు (1:6, 7).
   సి. దేవునిపై ఆనుకొనుటకు నేర్పించాయి (1:9, 10; 12:10).

B. మనకు కూడ సమస్యలున్నాయి (1:7).
1. కొరింథీయులకు సమస్యలున్నాయి; మనకు కూడ ఉన్నాయి.
2. మనం కూడ నిరుత్సాహపరచబడతాం!

II. మన సమస్యలన్నిటిలో దేవుడు మనలను *ఆదరించగలడు.*

A. దేవుడు పౌలును ఆదరించాడు.
1. కొన్నిసార్లు దేవుడు మన బాధలనుండి రక్షిస్తాడు (పేతురును చెరసాలలోనుండి విడిపించడాన్ని గమనించు, అపొస్తలుల కార్యములు 12). ఎక్కువ తరచుగా దేవుడు మన బాధలలో మనలను రక్షిస్తాడు.
2. అనేక మార్గాల్లో దేవుడు పౌలును ఆదరించాడు. ఈ భాగంలో మూడు ప్రత్యేకమైన విధానాలు ప్రస్తావించబడ్డాయి:
   ఎ. దేవునియందు పౌలుకున్న నమ్మికవలన (1:9).
   బి. అపాయమునుండి పౌలును తన కరుణాహస్తముతో కాపాడాడు: "ఆయన అట్టి గొప్ప మరణమునుండి మమ్మును తప్పించెను, ఇక ముందుకును తప్పించును. ... ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయనయందు నిరీక్షణగలవారమై యున్నాము" (1:10).
   సి. సహ క్రైస్తవుల ద్వారా (1:11; 7:6, 13).
3. తత్ ఫలితంగా భవిష్యత్తు కొరకైన గొప్ప నమ్మకం పౌలుకుంది (1:10)! గతంలో దేవుడు అతని ఆదరించాడు; ఇప్పుడును దేవుడు ఆదరిస్తున్నాడు; భవిష్యత్తులోను ఆయన అతని ఆదరించును!

B. దేవునికి మనం అవకాశమిస్తే, ఆయన మనలను కూడ ఆదరిస్తాడు, మనం ఆయనతో సహకరించినట్టయితే (1:7).

1. ప్రతి పరిస్థితిలోను తాను ఏమి చేయగలడో పౌలు దానిని ఎల్లప్పుడు చేశాడు.
2. దేవుడు తన ఆదరణను గాని, ఆయన దీవెనలలో మరి వేటినైనను మనమీద బలవంతంగా రుద్దడు.
3. మనం ఆయనకు అందుబాటులో ఉంటే, దేవుడు సమర్థుడే.

III. మన ఆదరణ కేవలం మనకే ఉంచుకోకూడదు.
   A. ఇతరులను ఆదరించడానికి మనం ఆదరించబడ్డాం (1:4, 6).
      1. దేవుని సహాయంతో ఒక విపత్కరమైన పరిస్థితినుండి బయటపడినట్టయితే, ఆలాటి సమస్యలో ఉన్నవారికి సహాయపడడానికి మనం ప్రత్యేకించి యోగ్యత పొందాం. అంటే, దేవుడు మనకు ప్రత్యేకమైన పరిచర్యను అనుగ్రహించాడు!
      2. దేవునిచేత మనం ఆదరించబడడం అనేది సమస్యల్లో ఉన్నవారికి, వారు అనుభవిస్తున్న శోధనలు ఎలాటివైనా, *నిరీక్షణా సందేశాన్ని* యిస్తుంది!
   B. ఈ లేఖన భాగంలో, *అందరు* ఆదరించబడ్డారు (2:7; 7:5నుండి.).
      1. కొరింథు తీతును ఆదరించింది, ఆలాగున తీతు పౌలును ఆదరించగలిగాడు. పౌలు కొరింథీయులను ఆదరించాడు. చివరిగా, మారుమనస్సు పొందిన సహోదరుని ఆదరించుమని అతడు తిరిగి కొరింథీయులను హెచ్చరించాడు.
      2. ఈ విధంగా దేవుని ఆదరణ పని చేయాలి! అది హృదయమునుండి హృదయమునకు అందించబడుతుంది.

ముగింపు

ప్రోత్సహింపబడదాం! ఇతరులను ప్రోత్సహించుదాం.